13L41

శ్రీరస్తు.

నూజివీటి

శ్రీవేంకటేశ్వర శతకము.

బ్ర॥ మునగంటి వేంకటరత్నంగారి

ప్రియశిష్యుడగు

ఆయంచ వీరబ్రహ్మాచార్యులచే

రచియింపబడి

శ్రీమాన్ బొమ్మకంటి వీరరాఘవాచార్యులుగారిచే

పరిష్కరింపఁబడి

మ॥ రా॥ శిరికొండ మంగయ్యగారి

ద్రవ్యసహాయమున

నూజివీడు శ్రీగారీముద్రాక్షరశాలయందు ముద్రింపించి

గ్రంథకర్తచే ప్రకటింపఁబడియె

1941

MADRAS

శ్రీ వేంకటేశ్వరస్వామినేనమః

దాతృతా స్మృతి

మహారాజరాజశ్రీ, శ్రీరాజా శోభనాద్రిఅప్పారాయ బహద్దరు జమీన్‌దారు (ఎలమఱ్ఱుయెస్టేటు) ధొరవారి స్వాధీనమందుండి, నిరంతరము మహోత్సవాది మహావైభవంబు లనుభవించుచు, శ్రీ వారలను, సమస్తభక్తులను సకలభాగ్యంబు లొసంగి రక్షించుచున్న శ్రీ నూజివీటి వేంకటేశ్వర స్వామివారికిఁ గృతిసమర్పణముఁగావింపఁబడిన యీగ్రంథరచన ప్రోత్సాహకర్తలై ముద్రణద్రవ్య మొసంగిన మహోదారులనుగురించి ప్రశంసాపూర్వకముగా రచింపఁబడిన

సీ॥ మా॥ శ్రీలఁబెంపొందునూ ♦ జీవీడుపురవాసులై
వేలుపుఁగొండతె ♦ ల్గాలనంగఁ
బరగుసద్గుణులలో ♦ శిరికొండ వంశాబ్ధి
చంద్రుఁడై సత్కీర్తి ♦ సాంద్రుఁడనఁగ
వెలసి మంగళగిరి ♦ వేంకటనరసమ్మ
యనుసాధ్వివలన బి ♦ చ్చయనుగాంచ
నతఁడు లక్ష్మీనర ♦ సమయను సుమతిచే
మానితోదారుని ♦ మంగయాఖ్య
రామాంజనేయుని ♦ రహిఁగాంచె నందన
జ్యేష్ఠుండు సన్నుత ♦ శీలుఁడగుచు
సమ్మదంబొప్పఁబం ♦ డొమ్మిదివందల
యిరువదియేడవ ♦ త్సరమునందు

దా జనవరిఫస్టు ♦ తారీకునను వేంక
టాచలపతిపేర ♦ సంబముగను
విద్యాలయమునుస్థా ♦ పించి నూజివీటిలో
నిర్విఘ్నముగ దాని ♦ నేటివఱకుఁ
దనతమ్ముండుఁ దాను ♦ గొనసాగఁజేయుచు
నోజ్జలైయొప్పిరి ♦ సజ్జనములు
గనిసంతసంబందఁ ♦ గా వేంకటేశ్వరు
పాదాబ్జములను హృ ♦ త్పద్మమందు
నిలిపి నాతోనిట్లు ♦ బలికెదానొకనాడు
శతకంబు వేంకటే ♦ శ్వరునిపైని
రచియుంపు మనుర, పి ♦ ర్రబ్రహ్మకవియన
నంతకుము న్నెనా ♦ యాత్మలోన
గూడరచింపఁగాఁ ♦ గోర్కెగలిగియున్న
కారణమున భక్తి ♦ మీఱనపుడె
వ్రాయఁబ్రారంభించి ♦ బరిపూర్తిఁజేసి వి
న్పించిన నచ్చునో ♦ త్తించె మంగ
తే॥ యాహ్వయుండీ శతకమును ♦ హర్షమొప్ప
గావునను నిట్టి భక్తాగ్ర ♦ గణ్యులకుఁజి
రాయురారోగ్య పుత్ర పౌ ♦ త్రాభివృద్ధి
నిడుచు శ్రీవేంకటేశ్వరు ♦ డేలుఁగాత॥

ఇట్లు,

భక్తజనపాదరేణువు

ఆయంచ వీరబ్రహ్మాచార్యులు, నూజివీడు.

నూజివీటి

శ్రీ వేంకటేశ్వర శతకము

ఆ॥ శ్రీనివాస! శుభద ♦ శీల! పరంధామ!
దీనపోష! ప్రోవు ♦ దేవదేవ!
నిన్ను నమ్మి కొల్తు ♦ నిఖిలేశ! భవనాశ!
వేంకటేశ! నూజి ♦ వీటిపురీశ! 1

ఆ॥ శ్రీకరా! కృపాబ్ధి! ♦ లోకేశ! నీపేర
నాటవెలది శతక ♦ మందముగను
నాచరించి కృతిస ♦ మర్పింతుఁ గైకొమ్ము
వేంకటేశ! నూజి ♦ వీటిపురీశ! 2

ఆ॥ వారణాస్యునకును ♦ వందనమొనరింతు
నేను జేయుటకును ♦ బూనుకొనిన
పనికి విఘ్నము రాక ♦ పరిపూర్తిఁ జేయింప
వేంకటేశ! నూజి ♦ వీటిపురీశ! 3

ఆ॥ నలువ చెలిని నాదు ♦ నాలుక తుదనిల్చి
తాండవంబొనర్చు ♦ చుండుమనుచుఁ
బ్రార్థనంబుఁ జేతు ♦ భక్తియుతుండనై
వేంకటేశ! నూజి ♦ వీటిపురీశ! 4

ఆ॥ పరమభక్తి నాదు ♦ గురువరు మునగంటి
కులశశాంకుఁడనఁగ ♦ వెలయుఘనుని
వేడుకొందు నెపుడు ♦ వేంకటరత్నమున్
వేంకటేశ! నూజి ♦ వీటిపురీశ! 5

ఆ॥ వినుతిఁ జేతునాదు ♦ జననీ జనకుల. నా
యంచకులుల వేంక ♦ మాంబ శేష
యాభిధానులనుహృ ♦ దాంబుజమునవిల్పి
వేంకటేశ నూజి ♦ వీట్పురీశ! 6

ఆ॥ అనఘ! మత్స్యమూర్తి♦వై సంద్రమునఁజొచ్చి
సోమకుని వధించి ♦ నీవు మెప్ప
వేదములను దెచ్చి ♦ వేధకొసంగవే
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 7

ఆ॥ కూర్మరూపుఁదాల్చి ♦ కుధరము బైకెత్తి
ప్రోవలేదె మున్ను ♦ దేవతలను
దేవ! మమ్మునట్లె ♦ ప్రోవంగరాదొకో
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 8

ఆ॥ మునుకిటి స్వరూప ♦ మునుదాల్చి యాహిర
ణ్యాక్షుఁ దునిమివైచి ♦ యవనిని గుడి
కోఱదాల్చినట్టి ♦ ధీరుండవీవెకా
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 9

ఆ॥ పరమభక్తుఁడైన ♦ ప్రహ్లాదునేలవే
కఠినచిత్తుఁడైన ♦ కనక కశిపు
నాశనంబొనర్చి ♦ నరహరివై మున్ను
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 10

ఆ॥ వామనుండవగుచు ♦ బలిని గోరి మూడడుగులు
భూమి దానమడిగి ♦ పుచ్చుకొనుచు
నాక్రమింపవే య ♦ జాండంబులెల్లను
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 11

ఆ॥ ఇరువదొక్కమార్లు ♦ నరనాథశిరములు
నఱికి మెట్లుగట్టి ♦ నాకమునకు
గురునిబంపలేదె ♦ పరశురాముడవునై
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 12

ఆ॥ జనకజాత నెత్తు ♦ కొనిపోయి లంకలో
డాచినట్టి దశవ ♦ దనునిఁద్రుంచి
సీతఁదెచ్చినావు ♦ శ్రీరామమూర్తివై
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 13

ఆ॥ భుజబలంబు మెఱయ ♦ ముసలాయుధహలాయు
ధములదాల్చిరిపుల ♦ దర్పమడఁచి
దిగ్విజయముఁగాంచి ♦ తివిగాదె బలుఁడవై
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 14

ఆ॥ ఆర్యపోషణా! మ ♦ హాజగన్నాథము
నందుబొద్ధమూర్తి ♦ వైయహింస
యనెడు పరమధర్మ ♦ మును నిల్పితివిధాత్రి
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 15

ఆ॥ కలికిమూర్తివగుచుఁ ♦ గలియుగాంతమ్మునఁ
బాపమతులనెల్ల ♦ రూపుమాపి
సలిపెదీవుధర్మ ♦ సంస్థాపనంబును
వేంకటేశ! నగరాజి ♦ పీఠ్పురీశ! 16

ఆ॥ కుండలీంద్రశయన! ♦ పుండరీకేక్షణ!
మణివిభూష! శౌరి! ♦ మంజుభాష!
పక్షిరాజగమన! ♦ రక్షించుమా, మమ్ము
వేంకటేశ! నగరాజి ♦ పీఠ్పురీశ! 17

ఆ॥ గానలోల! నరస ♦ ఖా! దీనమందార!
భవ్యశీల! సత్య ♦ పాలవాల!
కన్నడేలమమ్ముఁ ♦ గరుణించుమీవేళ
వేంకటేశ! నగరాజి ♦ పీఠ్పురీశ! 18

ఆ॥ దిక్కులేని యట్టి ♦ దీనజనులకెల్ల
దిక్కునీవకావె ♦ దేవదేవ!
కనుకనిన్నునమ్మి ♦ కైమోడ్పులర్పింతు
వేంకటేశ! నగరాజి ♦ పీఠ్పురీశ! 19

ఆ॥ శిష్టజనులఁబెంప ♦ దుష్టులశిక్షింప
ధర్మమునురనిలుప ♦ ధాత్రిలోన
నవసరమునుబట్టి ♦ యవతారమెత్తెదు
వేంకటేశ! నగరాజి ♦ పీఠ్పురీశ! 20

ఆ॥ భవ్యచరిత! యెంత ♦ బ్రతిమాలుకొన్నను
గాని నీదుమనసు ♦ కరుఁగదేమి
కారణంబొ తెల్పఁ ♦ గాఁ బ్రార్థనముఁ జేతు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 21

ఆ॥ ఆర్తరక్షణా! భ ♦ వాంభోధితరణ! నీ
లీలలను నెఱుంగఁ ♦ జాలరెవరు
భక్తితోడ నిన్ను ♦ భజియించుటయె కాని
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 22

ఆ॥ శంఖచక్రధారి ♦ జగతిలో నీసరి
వేల్పులేరి ప్రాన ♦ వేమురారి!
భక్తహృద్విహారి! ♦ భవహారి! దైత్యారి!
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 23

ఆ॥ అలుకఁ జెందుటేల ♦ నబ్జాక్ష! నాయెడ
నీదు నందనుఁడను ♦ నేనుగాన
తనయుతప్పులెల్లఁ ♦ దండ్రి సహింపఁడే
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 24

ఆ॥ మేరుధీర! కావ ♦ వేరా! పరాత్పర!
సకలలోకనాథ! ♦ సదమలాత్మ!
నిగమవేద్య నిన్ను ♦ నెరనమ్మి కొలిచెద
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 25

ఆ॥ దురితములను బాపు ♦ దొరవు నీవనుచు నీ
మరుగుఁ జొచ్చినాఁడఁ ♦ బరమపురుష!
వెరపుదీర్చి నన్నుఁ దరి ♦ జేర్చుమో తండ్రి!
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 26

ఆ॥ జగతిఁ దిరుపతులకుఁ ♦ జనలేని భక్తుల
కొఱకు నూజివీటి ♦ పురిని వెలసి
వరములొసఁగి నీవు ♦ దరిఁ జేర్చుచుందువు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 27

ఆ॥ సుజనజీవనా! వ ♦ సుంధర నీకన్న
దైవమెందు లేదు ♦ తలఁచిచూడ
దేవ! నన్ను మించు ♦ దీనుఁడెందును లేఁడు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 28

ఆ॥ వాసవాదివిబుధ ♦ వందిత! కమలాక్ష!
నీలదేహ! సత్కృ ♦ పాలవాల!
భక్తిమీఱ నిన్ను ♦ భజియింతు మమ్మేలు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 29

ఆ॥ ప్రేమమీఱ నీదు ♦ నామామృతంబునుఁ
దనివిదీరఁ గ్రోలు ♦ మనుజులకును
సర్వకామితములు ♦ సమకూర్చుచుందువు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 30

ఆ॥ భానుకోటితేజ! ♦ భవనాశ! నీపూజఁ
జేయువాఁడు ముక్తిఁ ♦ జెందుఁగాని
చేయలేని ఖలుఁడు ♦ చెందు నేచెనుఁగాని
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 31

ఆ॥ పరమపురుష! భక్త ♦ వరద! నిరామయ!
నిరుపమాన! పూత ♦ చరిత! సదయ!
తరుణమిదియె నన్ను ♦ గరుణతోదరిఁజేర్చ
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 32

ఆ॥ నిన్ను మానసమున ♦ నిల్పి భజింపఁగాఁ
జానలట్టి ఖలుని ♦ జన్మ మేల
గాననిన్ను భక్తి ♦ మానక జపియింతు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 33

ఆ॥ భక్తజన హృదబ్జ ♦ భాస్కర! సర్వేశ!
భవ్యచరిత! నీదు ♦ పాదములను
బూజఁజేతుమమ్ము ♦ బోషింపుమో దేవ!
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 34

ఆ॥ నీమహిమ నుతింప ♦ నే నెంతవాఁడను
జిలువఱేనికైనఁ ♦ జేతగాదు
సహజభక్తి వినుతి ♦ సల్పుటయే తప్ప
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 35

ఆ॥ మాన్యచరిత! దివ్య ♦ మంగళవిగ్రహ
భవలతాలవిత్ర! ♦ పద్మనేత్ర!
కలుషవన కుఠార! ♦ యలివేలు మంగేశ!
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 36

ఆ॥ తల్లి దండ్రి గురువు ♦ దైవంబువునునీవె
మిత్రబాంధవులును ♦ ధాత్రినీవె
నిన్నుమించువార ♦ లున్నారె శ్రీహరి!
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 37

ఆ॥ సంతులేక నిన్ను ♦ ధ్యానించువారి
సంతునొసఁగివారి ♦ చింతఁదీర్చి
పరమకరుణతోడఁ ♦ బాలించుచుందువు
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 38

ఆ॥ భాసురాంగ! శ్రీని ♦ వాస! ప్రణుతభక్త
పారిజాత! నేను ♦ బామరుఁడను
భయముదీర్చి యెట్లు ♦ పాలింతువో నన్ను
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 39

ఆ॥ అనుపమాన! నీప ♦ దాంబుజద్వయము నే
విడువఁజాల నెపుడు ♦ విమల హృదయ!
తడవుసేయఁబోక ♦ దయఁజూడు మికమమ్ము
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 40

ఆ॥ నిలువు దోపుదోచి ♦ తలనున్నఁగాఁజేసి
చెప్పు బెట్టికొట్టి ♦ తప్పుఁదిద్ది
ప్రజలఁబంపుమనుచు ♦ బంటులనుంచితే
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 41

ఆ॥ ఎవరిబాకియైన ♦ నెగవైచెదరుగాని
తండ్రి! నీదుబాకి ♦ దమ్మిడియును
తప్పకుండఁదీర్చె ♦ ద కవరైనను భక్తి
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 42

ఆ॥ నలినవదన! నీదు ♦ నామసుధారసం
బానిముక్తిఁజెంద ♦ నగునుగాని
కొమ్ముచొల్లునీటి ♦ క్రోలి తరింతురే
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 43

ఆ॥ సిరివ్రకాంత! ధీర! ♦ నిగమాంతసంచార
కనకవసనధారి! ♦ ఖలవిదారి
దర్శనంబొసంగి ♦ దయఁజూడుమమ్ము
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 44

ఆ॥ సకల భూతవితతి ♦ సమతనుభావించి
పరధనంబుపైని ♦ భ్రాంతిమాని
భక్తిమీఱనిన్ను ♦ భజియింపఁగావలె
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 45

ఆ॥ కాననమున నొంటి ♦ గానేగునప్పుడు
నిద్రబోవునపుడు! భద్రముగను
గరుణజీవకోట్లఁ ♦ గాపాడెదవునీవు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 46

ఆ॥ ముదుపుగట్టి నీకు ♦ మ్రొక్కినభక్తాళి
యిడుమలెల్లఁ బాపి ♦ కడుముదమున
రమ్యచరిత! నీవు ♦ రక్షించుచుందువు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 47

ఆ॥ ఎంత వేడుకున్న ♦ నిసుమంతయునునీకుఁ
గరుణరాదదేమి ♦ కారణంబొ
కఠినమూనఁదగునె ♦ కన్నబిడ్డల యెడ
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 48

ఆ॥ పిన్ననాటినుండి ♦ నిన్నెదలచుచున్నఁ
గన్నతండ్రి! మనసు ♦ కరుగదేమి
యభయమీయకున్న ♦ నదుగెత్తనీయను
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 49

ఆ॥ పరగ నండ పిండ ♦ బ్రహ్మాండముల యందు
నీవుసందులేక ♦ నిండియుంటి
వనఘ! నీదుమహిమ ♦ గనఁ జాలరెవ్వరు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 50

ఆ॥ కాంచనోత్తరీయ! ♦ కాపుమాశ్రితగేయ!
దాసజనవిధేయ! ♦ దైవరాయ!
చూపుమయ్య! కరుణ ♦ నీపాలఁ బడినాఁడ
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 51

ఆ॥ సృష్టిఁ జేయునీవు ♦ స్రష్టవై పోషింపఁ
బుండరీకలోచ ♦ నుండవగుచు
లయమొనర్పఁ ఫాల ♦ నయనుండవైతివి
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 52

ఆ॥ చక్రి! దంతిరాజు ♦ నక్రంబుచేఁ జిక్కి
నీవెదిక్కటంచు ♦ నిన్ను వేఁడ
మకరిఁ బిల్కుమార్చి ♦ మనిచితి వాతని
వేంకటేశ నూజి ♦ వీట్పురీశ! 53

ఆ॥ చేరెడడుకులను గు ♦ చేలుండు నీకీయ
నతనిలేమిఁ బాపి ♦ కుతుకమునను
సకలభాగ్యములు నొ ♦ సంగిరక్షింపవే
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 54

ఆ॥ నీరజాక్ష! యీశ ♦ రీరంబనిత్యంబ
టంచు మానసమున ♦ నెంచఁబోక
స్థిరమటంచునమ్మి ♦ చెడిపోదురజ్ఞులు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 55

ఆ॥ కాలమెల్ల వృథగ ♦ గడపి వార్థకమున
గొలిచి ముక్తిఁ గోంద ♦ వలనుపడునె
శక్తిగలిగినపుడె ♦ ధ్యానింపవలెనిన్ను
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 56

ఆ॥ ఆశ్రితావనా! ని ♦ రామయా! బుధలోక
పాలమమ్ముఁ బ్రోవ ♦ వేలనయ్య!
నీదు పాదసేవ ♦ నిరతంబొనర్చెద
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 57

ఆ॥ మానభంగమొదవ ♦ గానున్న ద్రౌపది
యన్న! నిన్ను వేడు ♦ కొన్న సభను
నక్షయముగఁ జీర ♦ లందించితివిగదా
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 58

ఆ॥ అండమందుఁ బిండ ♦ మందును బ్రహ్మాండ
మందు నీవునిండి ♦ యఖిలలోక
తతిని గుక్షిలోనఁ ♦ దాల్చి రక్షింతువు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 59

ఆ॥ అమల యాదవాన్వ ♦ యంబున నావిర్భ
వించి కృష్ణుఁడనఁగ ♦ వెలసి దుష్ట
పూర్వదేవతతులఁ ♦ బొలియించితివి మున్ను
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 60

ఆ॥ కోపమేల నేను ♦ నీపాలఁబడినాడ
దాపుఁ జేర్చి ప్రోవ ♦ వేపకేశ!
శ్రీపతీ! కృపాబ్ధి! ♦ తాపసమందార!
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 61

ఆ॥ అప్రమేయ! శౌరి! ♦ యస్ఖలితబ్రహ్మ
చారివగుచు బదియు ♦ నారువేల
గోపికాంగనలను ♦ గూడి మెలఁగితివి
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 62

ఆ॥ జగతిధనికులకును ♦ సంతానమీయక
కూడు లేనివాండ్ర ♦ కుత్తుకకును
వలదటన్నఁ జుట్టి ♦ యలయించుచుందువు
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 63

ఆ॥ నిశ్చలత్వమునను ♦ నీనామమే ప్రోద్దుఁ
బఠనఁజేయు పరమ ♦ భక్తులకును
గనుఁగొనంగ ముక్తి ♦ కరతలామలకమౌ
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 64

ఆ॥ చిలువపాన్పుదంట! ♦ జీతబత్తెంబులు
లేని నీదుకొలువు ♦ నేనుగొలుచు
చున్నవాడనన్ను ♦ మన్నింపుమింకను
వేంకటేశ! నూజి ♦ వీడ్పురీశ! 65

ఆ|| భవ్యచరిత! నేను ♦ పనిపాటలను మాని
సేవయుచితముగను ♦ జేయుటకును
నీకు నెన్నఁడైన ♦ నే బాకియుంటినా
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 66

ఆ|| లోకనాథ! వెట్టి ♦ చాకిరిఁ జేయించు
కొనుట మిమ్ముఁ బోటి ♦ ఘనుల కెపుడుఁ
దగదు నన్ను నీవు ♦ దరిఁ జేర్చి రక్షించు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 67

ఆ|| నన్నుఁ బోవకున్న ♦ నడివీధిలో నిన్ను
నిలువఁబెట్టి నేను ♦ నీదువలనఁ
గూలినిప్పుడే వ ♦ సూలుఁ జేసెదఁ జూడు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 68

ఆ|| రాజుబంటు బంటు ♦ రాజగుచుండును
గాలమహిమఁ దెలియఁ ♦ గాఁదరంబె
మహిఁ త్రిశంకుసూతి ♦ మాలనుగొలువఁడే
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 69

ఆ|| ఘనకృపాలవాల! ♦ సనకసనందాది
మునులు నీపదాబ్జ ♦ ములనుగొలిచి
దురితములను బాసి ♦ తరియించరేమున్ను
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 70

ఆ॥ ఇందిరేశ! భక్త ♦ చందన! సర్వేశ!
యప్రమేయ! శౌరి! ♦ స్వప్రకాశ!
కనికరమునమమ్ము ♦ వనమాలి! ప్రోవవే
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 71

ఆ॥ నిఖిల కష్టములకు ♦ నెలవగు సంసార
సాగరంబునీదఁ ♦ జాలనేను
గన్నతండ్రి! వేగ ♦ నన్నొడ్డుఁ జేర్పుము
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 72

ఆ॥ అద్రిసదృశ! ధీర! ♦ యసమాన! కరుణా స
ముద్ర! నినుభజింతు ♦ మోక్షమిడుము
క్షుద్రదేవతలను ♦ స్తుతియింప నెన్నఁడు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 73

ఆ॥ పత్రిరాజగమన ♦ పరికింపనీపేరు
నేతిబీరకాయ ♦ రీతియగును
నన్ను గరుణఁజూడ ♦ కున్నచో నిత్తఱి
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 74

ఆ॥ పండితులనుజూచి ♦ పరిహసింపఁగరాదు
సాధుజనులకెగ్గు ♦ సలుపరాదు
బీదవారి నెపుడుఁ ♦ బీడింపగారాదు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 75

ఆ॥ తనదు తప్పుఁదాను ♦ మనమునం దెంచక
పరులతప్పులెన్న ♦ నరయువాడు
కారుదున్నపోతు ♦ గాకమనుష్యుఁడే
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 76

ఆ॥ పరులకెన్ని ధర్మ ♦ పన్మార్గములనైనఁ
జెప్పవచ్చుఁదాను ♦ సేయలేమ
నుశివినట్లు నడువఁ ♦ గడుఁగష్టమగుఁగాదె
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 77

ఆ॥ ధన మదాంధులగుచు ♦ మనమున నినుసదా
నిలిపికొలువలేని ♦ కలుషమతుల
చెలిమిఁ జేయునట్టి ♦ చెనటుల బ్రతుకేల
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 78

ఆ॥ పాపభీతివీడి ♦ పరకాంతలనుగూడి
యదియె స్వర్గభోగ ♦ మనుచుఁదలచి
నిన్నుమఱచునట్టి ♦ నీచులగతియేమి
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 79

ఆ॥ తననుదాను బాగడు ♦ కొనుచును నిరతంబుఁ
బరులనిందసేయు ♦ వెరపులేని
కూరమతులకెట్లు ♦ కుదురు నీపదభక్తి
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 80

ఆ॥ తనకు లేదటంచు ♦ మనమునఁ గుందుచు
నొరులకలిమిఁ గాంచి ♦ యోర్వ కేడ్చు
తుచ్ఛనరుల కెట్లు ♦ దొరకును మోక్షంబు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 81

ఆ॥ తల్లిదండ్రు లైనఁ ♦ జెల్లినమన వచ్చు
పరపతింత చెడిన ♦ బ్రతుక లేరు
కంతుజనక! ధాత్రి ♦ నెంతేసి వారును
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 82

ఆ॥ కాకిముక్కునకును ♦ గట్టినరత్నంబు
పగిదిఁ గాదె యొక్క ♦ సొగసుఁ గత్తె
మోటుమానిసికిని ♦ ముడివెట్టుటరయగా
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 83

ఆ॥ ఐనవారికాకు ♦ లందున వడ్డించి
కానివారలకును ♦ గంచములను
బెట్టుచుందు రెపుడుఁ ♦ బ్రియ మొప్పఁ జెనటులు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 84

ఆ॥ క్షితిని గొంతమంది ♦ మతభేదమున దమ
మతము మంచి దితర ♦ మతము చెడ్డ
దనుచు నిందసేతు ♦ రజ్ఞానవశమున
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 85

ఆ॥ మనసునిలుప లేని ♦ మానవాధములకు
ముక్కుమూసినీట ♦ మునిగిజపత
పంబులాచరింప ♦ ఫలమింతగలుగునే
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 86

ఆ॥ భర్తయాజ్ఞ శిరము ♦ పైనిడుకొని సదా
నడచుకొనెడు సతికి ♦ బుడమివేరు
వ్రతములాచరింప ♦ వలయునె పరికింప
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 87

ఆ॥ కలిమిగలుగువారు ♦ కానివారును నాప్త
బంధువర్గమగుచుఁ ♦ బరగుచుంద్రు
లేనివారు ముఖ్య ♦ లేనియుఁ బరులౌను
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 88

ఆ॥ తెలుకొండెకొనకుఁ ♦ దేనెరాచిన విస
మెటులపోదొ యటులె ♦ కుటిలునకును
నీతిఁగఱపు టెల్ల ♦ నిష్ప్రయోజనమౌను
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 89

ఆ॥ సారహీనమైన ♦ సంసారమున మర్త్యుఁ
డంటి యంటకుండ ♦ ననవరతముఁ
గుమ్మరంగవలయుఁ ♦ గుమ్మరపురువట్లు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 90

ఆ॥ కల్లుద్రావ వెండి ♦ కప్పెరఁ జెడుకూళ్ళు
గుడువబోవునపుడు ♦ మడియ దేల
బోడితలకు మల్లె ♦ పూదండ యేటికి
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 91

ఆ॥ నాలిబూతమునకు ♦ మేలుఁగావించుట
పాలుఁబోసి చిలువ ♦ నేలినట్లు
గాక తనకు మేలు ♦ గలుగ దెన్నటికిని
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 92

ఆ॥ అత్తవారిసొమ్ము ♦ నపరిమితంబుగాఁ
దినుచు నుంతయైనఁ ♦ దృప్తిఁగనక
గొణుగుచుండు నెప్పుడు ♦ కూళయగు నల్లుండు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 93

ఆ॥ ధనికుఁ డెట్టిచెడ్డ ♦ పనినాచరించిన
వానిఁదప్పటంచుఁ ♦ బలుకఁడొకఁడు
ధన విహీనుమంచి ♦ పనినైనఁ దప్పంద్రు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 94

ఆ॥ సుగుణరాశియైన ♦ మగువతో సంసార
మదియె స్వర్గభోగ ♦ మగును జగతి
రాగతోడఁ గాపు ♦ రంబె నరకమగును
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 95

ఆ॥ రాక్షసులు సనంగ ♦ నీక్షితిలోఁ గూర
కర్మములనొనర్చు ♦ కలుషమతులు
గాక వేరుగా నొ ♦ కరు లేరుపరికింప
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 96

ఆ॥ సత్యశీలురగుచు ♦ సతతంబును బరోప
కారులగుచుఁ బుణ్య ♦ కర్మములను
జేయునట్టివారు ♦ జేజేలతోసముల్
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 97

ఆ॥ లలితచరిత! జ్ఞాను ♦ లమటంచు గంజాయి
దమ్ముఁగొనుచు శిష్య ♦ తతులవలనఁ
జూరగొంద్రు ధనము ♦ శుష్కవేదాంతులు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 98

ఆ। కష్టకాలమందు ♦ గనరానివిందేలఁ
గూడుగుడ్డలిడని ♦ కొమరుడేల
దానగుణములేని ♦ ధనవంతుడేటికి
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 99

ఆ॥ వాసవాదివిబుధ ♦ వందిత! ధనకాంత
తనయుఁడెంత చదువు ♦ కొనినఁగాని
తండ్రిపేరుఁజెప్పఁ ♦ దడబడుచుండును
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 100

ఆ॥ అన్నదమ్ములకును ♦ నాప్త బంధువులకుఁ
దల్లిదండ్రులకును ♦ బిల్లలకునుఁ
బైకమెవరికైనఁ ♦ బగఁదెచ్చుచుండును
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 101

ఆ॥ అత్తబెట్టుచుండు ♦ నారళ్ళకనరావు
కోడలాచరించు ♦ కొంటెపనులు
కానుపించునాపె ♦ కర్మంబదేమొకో
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 102

ఆ॥ అవసరమున కీయ ♦ డని తెలిసినవాని
కప్పునీయఁగూడ ♦ దనఘ! తమకు
నప్పొసంగువానిఁ ♦ ద్రిప్పించుకొనరాదు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 103

ఆ॥ విత్తవంతుఁడనని ♦ విఱ్ఱవీగఁగరాదు
ధనవిహీనుఁగ సరు ♦ కొనఁగరాదు
కలిమిలేములెన్నఁ ♦ గా నస్థిరంబులు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 104

ఆ॥ జవ్వనంబుఁగాంచఁ ♦ జంచల లతవంటి
దట్టిదాని దిరము ♦ టంచునమ్మి
మూఢమతులు పాప ♦ ముల నాచరింతురు
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 105

ఆ॥ ప్రియము గలుగు విందు ♦ పీయూష సమమగా మ
ననుభవించువానిఁ ♦ దనియఁ జేయుఁ
బ్రియము లేని విందు ♦ విషతుల్యమై తోఁచు
వేంకటేశ నూజి ♦ వీట్పురీశ! 106

ఆ॥ సరసునకు నొసంగఁ ♦ జను నెన్నటికిఁ గృతి
నిందు వేడ్కను సర ♦ సుండు గాని
వానికిడిన గౌర ♦ వమునకు భంగమౌ
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 107

ఆ॥ తమ్మికంటి! యీశ ♦ తకముద్రణమునకు
ధనమొసంగినట్టి ♦ ధార్మికుండు
పరమభక్తుఁడైన ♦ సిరికొండ మంగయ్య
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 108

ఆ॥ ధరణి సుగుణియైన ♦ సిరికొండ మంగయ్య
భక్తవరున కఖిల ♦ భాగ్యము లిడి
నిరత మేలుమయ్య! ♦ పరమేశ! భవనాశ!
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 109

ఆ॥ మంగళంబు నీకు ♦ మాన్యచరిత! జయ
మంగళంబు నీక ♦ నంగ జనక!
మంగళంబుఁ గొనుము ♦ మంగళవిగ్రహా!
వేంకటేశ! నూజి ♦ వీట్పురీశ! 110